సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'

● జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయని చెప్పారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ఆదేశాల మేరకు ఫిర్యాదులను ఆన్‌లైన్ చేసి పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ అధికారులకు పంపించినట్లు ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.



కాలనీ సమస్యలపై కార్పొరేటర్‌తో చర్చిస్తున్న పీజేఆర్‌నగర్ వాసులు

సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): పీజేఆర్‌నగర్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ హామీనిచ్చారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీ వాసులు సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కాలనీ సమస్యలపై సమావేశమయ్యారు. కాలనీలో సీసీరోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలను కార్పొరేటర్‌కు స్థానికులు వివరించారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. కాలనీలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు శివరాజ్‌గౌడ్, భాస్కర్, అగ్రవాసు, మహేష్, బషీర్, ఖలీమ్, సుధాకర్, వెంకట్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ కుంటలను సిద్ధం చేయాలి

● కార్పొరేటర్ రోజాదేవి



బతుకమ్మ కుంటను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): వారం రోజుల్లో ప్రారంభం కానున్న బతుకమ్మ పండుగకు కుంటల వద్ద మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులు, ఏఈ నిఖిల్‌తో కలిసి బతుకమ్మ కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మ కుంట వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా లైటింగ్, నీటి సదుపాయాలు, ఇతర అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నేత రాఘవేంద్ర

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

● కాంగ్రెస్ నేత రాఘవేంద్ర

కూకట్‌పల్లి/ అల్లాపూర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి బీ-బ్లాక్ మాజీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర అన్నారు. పాండురంగానగర్‌లోని తన కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులకు సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితుల్లో పేదలను ఆదుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాంతారావు

రేపు జాతీయ జెండా ఎగురవేయాలి

● బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి కాంతారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని డివిజన్‌లలో ఈ నెల 17న జాతీయజెండా ఎగురవేయాలని బీజేపీ శ్రేణులకు పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. సోమవారం బీజేపీ కూకట్‌పల్లి కార్యాలయంలో కన్వీనర్ శ్రీకర్‌రావుతో కలిసి మాట్లాడారు. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యాక్రమాలు నిర్వహించాలని సూచించారు. సేవ పక్షంలో భాగంగా మొక్కలు నాటడం, స్వచ్ఛ భారత్, రక్తదానం, 21న నెక్లెస్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహం నుంచి నమో యువ పేరిట త్రీ కే మారథాన్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవికుమార్, శంకర్‌రెడ్డి, మహేందర్, అభిషేక్‌గౌడ్, హరిప్రసాద్, శివరంజన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న గాయత్రి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

కాలనీ సమస్యలు పరిష్కరించండి

అల్లాపూర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులను కోరారు. ఆదివారం రాత్రి వుమెన్స్ పార్కు ఆవరణలో గాయత్రి నగర్ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికులు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. లైబ్రరీ పార్కు, రైల్వే ట్రాకు ప్రాంతంలో అనేక సమస్యలున్నాయని, కొందరు గంజాయి మత్తులో సంచరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు సత్వరమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. సమావేశంలో సంఘం సభ్యులు, స్థానికులు జితేంద్ర, చారి, పద్మజ పాల్గొన్నారు.

బస్సు ఎక్కేదెట్లా..?

- ● కూకట్‌పల్లి బస్టాప్‌లో నిలిచిన మురుగు
- ● ఏళ్లు గడిచినా శుభ్రత శూన్యం
- ● ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- ● అధికారులపై ఆగ్రహం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీ బస్టాపుకు రోజూ వందలాది మంది ప్రయాణికులు వస్తుంటారు. అయితే వారిని బస్సుల కంటే ముందే మురుగు సమస్య స్వాగతం పలుకుతుంది. వర్షం పడిందంటే చాలు బస్టాపు చెరువును తలపిస్తుంటుంది. వర్షం తగ్గి వారం రోజులు గడిచిన మురుగు అలాగే ఉంటుంది. దీంతో బస్టాపుకు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య ఇప్పటిది కాదు.. పదేళ్లుగా కొనసాగుతోంది. ప్రయాణికులు, స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదు. అటు ఆర్టీసీ అధికారులు, ఇటు జీహెచ్‌ఎంసీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బస్టాపులో మురుగు..

కూకట్‌పల్లి మెట్రో స్టేషన్, శివానంద రిహాబిలిటేషన్ కేంద్రం మధ్యలో జిల్లా బస్సులు ఆగే ఆర్టీసీ బస్టాపు ఉంది. ఎంజీబీఎస్ నుంచి సంగారెడ్డి వైపు వెళ్లే జిల్లా బస్సులు అన్ని ఇక్కడ ఆగుతాయి. దీన్నే కూకట్‌పల్లి జిల్లా బస్టాపుల ఆర్టీసీ కేంద్రం అని కూడా పిలుస్తుంటారు. పదికి పైగానే ఆర్టీసీ బస్సులు నడుస్తుంటాయి. అంతటి ప్రాముఖ్యత ఉన్న బస్టాపులో కూర్చోలేం.. నిల్చోలేం.. ఇదేంటి అనుకుంటున్నారా.. అదే ఇక్కడి పరిస్థితి. వర్షం పడిందంటే చాలు బస్టాపులో వర్షపు నీరు నిలుస్తుంది. ఇది ఒక్క రోజులో సమస్య పరిష్కారం అవుతుందనుకుంటే పొరపాటే.. రోజులు గడిచినా సమస్య పరిష్కారం కాదు. దీంతో బస్సులు కూడా జాతీయ రహదారిపై ఎవరైనా చేయి ఎత్తితే ఆపుతారు లేదంటే ఆగకుండానే వెళ్తారు. వర్షం వచ్చినప్పుడు మాన్‌సూన్, హైడ్రా, ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ ఇలా అన్ని విభాగాల అధికారులు హడావిడి చేస్తుంటారు కానీ కూకట్‌పల్లి బస్టాపును పట్టించుకోరు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి బస్టాపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



బస్సుల కోసం జాతీయ రహదారిపై వేచి చూస్తున్న ప్రయాణికులు



రహదారిపైనే బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు



కూకట్‌పల్లిలోని జిల్లా బస్సులు ఆగే బస్టాపులో నిలిచిన మురుగు

త్వరలో శాశ్వత పరిష్కారం

వర్షం పడిన తర్వాత సిల్ట్ ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. దాన్ని క్లియర్ చేయమని హైడ్రాకు సిఫారసు చేశాం. అక్కడ నీరు నిల్వడం, మురుగు పేరుకు పోవడంపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. శాశ్వత పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

- ఈయూ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు, నగరంలోనే కూకట్‌పల్లిని అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం మూసాపేట డివిజన్‌లో బీజేపీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్‌తో కలిసి యూపీహెచ్‌సీలో సంపు, అవంతినగర్‌లో కమ్యూనిటీ హాల్ షెడ్, కబీర్‌నగర్ కమ్యూనిటీ హాల్, స్నేహపురికాలనీ కూడలి, బీఎస్పీ పార్కులో జిమ్ పరికరాలు, టాయ్‌లెట్స్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రూ. 1.11కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మొదలు పెట్టలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, తిరుపతి, సత్యం, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

హామీలన్నింటినీ నెరవేర్చుతా..

ఓల్డుబోయినపల్లి: ఓల్డుబోయినపల్లి డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలనన్నింటిని నెరవేర్చుతానని ఎమ్మెల్యే కృష్ణారావు హామీనిచ్చారు. డివిజన్ పరిధి ఆర్‌ఆర్‌నగర్‌లో రూ.48.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, డీఈ నిఖిల్ రెడ్డి, డివిజన్ ఏఈ ఆశ, జలమండలి మేనేజర్ యాదగిరి పాల్గొన్నారు.



స్నేహపురికాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మన్నె గణేష్‌కు నివాళి..

సీనియర్ ఉద్యమ నాయకుడు మన్నె గణేష్ చిత్ర పటానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్ సోమవార పూలమాల వేసి నివాళులర్పించారు. గణేష్ 6వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు ఓల్డుబోయినపల్లి మల్లికార్జుననగర్ భాగ్యశ్రీగార్డెన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్, డా.పరమేశ్వర్, డా.కల్యాణి, డా.నాగేశ్వర్‌రావు, డా.విశాల్, పంజాగుట్ట మిత్రా బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు పాల్గొన్నారు.

పోలీసులు అంకితభావంతో పని చేయాలి

● ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్‌కుమార్



ట్రాఫిక్ పోలీసులకు సూచనలు చేస్తున్న డీసీపీ రంజన్ రతన్‌కుమార్

బాలానగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవలందించడంలో పోలీసులు అంకిత భావంతో పని చేయాలని ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్‌కుమార్ సూచించారు. సోమవారం బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పీఎస్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన ట్రాఫిక్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీసీపీ సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ గిరిప్రసాద్, బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

28న భరత్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

ఫతేనగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఈ నెల 28న జరగనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారందరూ ప్రచారం మొదలు పెట్టారు. అదే విధంగా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న భిక్షపతి తన ప్యానెల్‌తో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

లక్ష్మీకమలాకర్‌కు జీవిత సాఫల్య పురస్కారం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): యాక్ట్‌నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైటెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ లక్ష్మీకమలాకర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. ఆమె 700 మంది రేకీ థెరపిస్టులను, అలాగే 11 మంది గ్రాండ్ మాస్టర్‌లను తయారు చేయడాన్ని గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు సంస్థ ప్రెసిడెంట్ కేఎస్ మూర్తి తెలిపారు.



జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటున్న లక్ష్మీకమలాకర్

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

కూకట్‌పల్లి, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): మూసాపేట ఆటోస్టాండ్ వద్ద సోమవారం ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీఐ వెంకటసుబ్బారావు, ట్రాఫిక్ సీఐ ముత్తుయాదవ్, ఎస్‌ఐలు శ్రీనివాస్‌బాబు, మల్లేశం, కృష్ణ, మైనారిటీ నాయకులు చున్నా పాషా, యూసుఫ్ పాషా, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులను ముస్లిం సోదరులు శాలువాతో సన్మానించారు.



సన్మానం పొందిన పోలీసులు

'యాత్రదానం' పోస్టర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌ఆర్టీసీ సామాజిక బాధ్యతలో భాగంగా వినూత్న సేవా కార్యక్రమం 'యాత్రదానం' నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మియాపూర్ డిపో-1 మేనేజర్ వంగల మోహన్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ అశ్వినీదేవితో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తుల పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభదినాలు వంటి ఆనందకర సందర్భాల్లో అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను పుణ్యక్షేత్రాలకు తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. తాము కోరుకునే శుభదినాన టీజీఎస్‌ఆర్టీసీకి విరాళం అందజేసి ఈ విరాళం ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ బస్సుల ద్వారా విహారయాత్రలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. యాత్రదానం కింద బస్సులను బుక్ చేసుకోవచ్చని, మరింత సమాచారం కోసం 9959226153, 7659029882, 040-69440000 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



యాత్రదానం పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. వంకాయ 21, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 35, కాకరకాయ 27, టమాటా 17, బీరకాయ 38, క్యాబేజీ 17, బీన్స్ 35, క్యారెట్ 35, గోబిపువ్వు 25, దొండకాయ 35, చిక్కుడుకాయ 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 35, దోసకాయ 13, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, మునగకాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

● ఏబీవీపీ నాయకుడు గోపాల్

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ కూకట్‌పల్లి కన్వీనర్ గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఏబీవీపీ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.8400కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువుకునే హక్కును దూరం చేస్తుందని ఆరోపించారు. జేఎన్‌టీయూ చౌరస్తా వద్ద ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు ధర్నాకు దిగనున్నారని ముందస్తు సమాచారంతో వారిని కేపీహెచ్‌బీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించిన ఏబీవీపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళి

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కార్యాలయంలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీనియర్ సిటిజన్స్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెంకటేశ్వర్లు, పూర్ణచందర్‌రావు, రాఘవేంద్రరావు, అన్నపురెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీనియర్ సిటిజన్స్

'ఆలయ భూమిని ఇస్కాన్ స్వాధీనం చేసుకోవద్దు'

రాయదుర్గం, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి గోపన్‌పల్లి గ్రామంలోని చిత్తారమ్మ దేవాలయం చుట్టూ ఉన్న భూమిని ఇస్కాన్ సంస్థ అధీనంలోకి తీసుకుని చదును చేశారు. దీంతో స్థానికులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురేందర్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిత్తారమ్మ దేవాలయం చుట్టూ ఉన్న భూమిని ఇస్కాన్ స్వాధీనం చేసుకుంటే బోనాల జాతర చేసుకునేందుకు స్థలం లేకుండా పోతుందన్నారు. శ్రీరంగనాథస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు నర్సింహ పాల్గొన్నారు.

సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

● హైదర్‌నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): సమాజాభివృద్ధికి మార్గదర్శకం చేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. హైదర్‌నగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ ఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్‌లు బహూకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అక్షర జ్ఞానాన్ని అందించి అజ్ఞానపు చీకట్లను తొలగించేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింలు, ఉపాధ్యాయులు మధుసూదన్, సాబర్‌అలీ, కుమార్, సువర్ణ, స్వప్న పాల్గొన్నారు.

తాగునీటి పైపులైను మరమ్మతు పనుల పరిశీలన..

హైదర్‌నగర్ డివిజన్‌లోని నిజాంపేట్ మెయిన్ రోడ్, ఓల్డ్ ముంబయి హైవే సర్వీస్ రోడ్డు వద్ద జరుగుతున్న వాటర్ మెయిన్ లైన్ లీకేజీ పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సోమవారం వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా వారం రోజులు పైపులైన్ లీకేజీ పనులు నిలిచిపోయాయని, త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ ఏఈ వివేక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

మెట్లపై నుంచి పడి వ్యక్తి మృతి

బాలానగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): మెట్లపై నుంచి కిందికి దిగుతూ కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాల్‌రెడ్డినగర్‌లో జరిగింది. బాలానగర్ సీఐ నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ డివిజన్ బాల్‌రెడ్డినగర్‌కు చెందిన గడియారం జనార్దన్ ఉమాశంకర్ (48) ఆదివారం రెండో అంతస్థు నుంచి మెట్లు దిగుతున్నాడు. ఈ క్రమంలో ఆకస్మాత్తుగా మెట్లపై పడడంతో అతని తలకు గాయమైంది. గమనించిన ఇంటి పక్క వారు జనార్దన్ భార్య ప్రశాంతలక్ష్మికి సమాచారం అందించారు. మొదట అతణ్ని సూరారం కాలనీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాగా జనార్దన్‌కు గత నెలలో స్టంట్ వేశారని, అప్పటి నుంచి అతను నీరసంగా ఉన్నాడని అతని భార్య ఫిర్యాదులో పేర్కొందని సీఐ తెలిపారు.



ఉమాశంకర్ (ఫైల్)

విశ్వకర్మ జయంతికి ఘన ఏర్పాట్లు

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమలు, పారిశ్రామిక వాడల్లో ఘనంగా జరుపుకునే విశ్వకర్మ జయంతి కోసం విశ్వకర్ముడి విగ్రహాలు సిద్ధమయ్యాయి. పనిముట్లకు సృష్టికర్తగా అన్ని వర్గాల ప్రజలచే పూజలందుకునే విశ్వకర్మ జయంతిని ఏటా సెప్టెంబరు 17న నిర్వహిస్తారు. పరిశ్రమలలో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే కార్మికులను విశ్వకర్మ అవార్డులతో సత్కరిస్తారు. అటువంటి వేడుకల కోసం విశ్వకర్మ విగ్రహాలు తయారై తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. లింగంపల్లి, మియాపూర్, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లో విశ్వకర్మ విగ్రహాలను విక్రయిస్తున్నారు. విభిన్న ఆకృతులు, రంగులతో విశ్వకర్మ విగ్రహాలు తయారయ్యాయి. పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, బాచుపల్లి, ఐడీఎల్ తదితర పారిశ్రామికవాడల్లో విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకుంటారు.



విభిన్న ఆకారాలతో రూపుదిద్దుకున్న విశ్వకర్మ విగ్రహాలు



బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని విశ్వకర్మ ఆలయం

వేడుకలకు ముస్తాబైన ఆలయం..

విశ్వకర్మ జయంతి సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని విరాట్ విశ్వకర్మ దేవాలయం ముస్తాబైంది. జయంతోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం నిత్యపూజలతో పాటు విశ్వకర్మ, కంచి కామాక్షి అమ్మవారి ఆలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించి వేడుకలను ఘనంగా ప్రారంభిస్తారు. సుప్రభాతసేవ, అభిషేకం, అలంకరణ, అష్టోత్తర అర్చన, సహస్రనామార్చన తదితర పూజలు నిర్వహించనున్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం సుప్రభాత సేవ, అష్టోత్తర అర్చన, మంత్ర పుష్పం, గణపతి పూజ, పుణ్యావహచనం, అంకురార్పణ, పంచబ్రహ్మ మంటపారాధన, విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం, పూర్ణాహుతి తదితర పూజలు జరగనున్నాయి. ఆలయ ప్రాంగణంలోని కంచి కామాక్షి అమ్మవారి ఆలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, వినాయక ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధ, సాయంత్రం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, కాలనీలోని ప్రధాన రహదారులపై స్వామివారి ఊరేగింపు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యుడు మాయబ్రహ్మం తెలిపారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్డు, ఓల్డ్ ముంబై హైవే సర్వీస్ రోడ్డు వద్ద జరుగుతున్న వాటర్ మెయిన్ లైన్ లీకేజీ పనులను వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి సోమవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాల కారణంగా వారం రోజులుగా మరమ్మతులు చేయలేకపోయారని, ఇప్పుడు అత్యవసరంగా పనులు చేయాలని అధికారులకు సూచించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, ప్రజలందరూ డివిజన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఏ సమస్యఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ ఏఈ వివేక్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీనియర్ సిటిజన్స్

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళి

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీనియర్ సిటిజన్స్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు, రామవేంద్రరావు, అన్నపురెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లయ్య సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ పరిశ్రమ అభివృద్ధి, కార్మిక సంక్షేమ కోసం దశాబ్దాల పాటు శ్రమించిన కార్మికనేత ఎల్లయ్య సేవలు చిరస్థాయిగా మిగిలిపోతాయని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఐఎన్‌టీయూసీ జాతీయ ఉపాధ్యక్షుడు, బీహెచ్‌ఈఎల్ కార్మిక సంఘం నాయకుడు జి.ఎల్లయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సంతాపసభల్లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రభుత్వ రంగ సంస్థల జేఏసీకి సారధిగా ఉన్నారని, కార్మికులను సంఘటితం చేసి ఉద్యమంలో భాగస్వాములుగా చేశారన్నారు. పరిశ్రమలో నూతనంగా అడుగు పెట్టే ప్రతీ కార్మికుడు పరిశ్రమ పునాదులైన వారి చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పటాన్‌చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, షర్ఫుద్దీన్, కుమార్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంతాప సభలో పాల్గొన్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు



బతుకమ్మ కుంటను కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

బతుకమ్మ కుంటలను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బతుకమ్మ కుంటలకు చేస్తున్న మరమ్మతు పనులను జీహెచ్‌ఎంసీ ఏఈ నిఖిల్‌తో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఈ పండుగను ప్రజలు ఆనందంగా నిర్వహించుకునేలా కుంటలకు మరమ్మతులు చేయాలని, శుభ్రత, లైటింగ్, నీటి సదుపాయాలు, భద్రత వంటి వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు.



నిషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు

బీజేపీని బలోపేతం చేస్తాం: బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు

గచ్చిబౌలి, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడిగా కుందే గణేశ్ నూతనంగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన రంగారెడ్డి జిల్లా అర్బన్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర విమోచన దినోత్సవం, పీఎం మోదీ జన్మదినం సందర్భంగా యువమోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న నిషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 3కె నమో యువరన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి, మహిపాల్ రెడ్డి, రాధాకృష్ణ, ఎల్లేష్, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు, అనిల్‌గౌడ్, స్రవంతి, లక్ష్మణ్, డాక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

'యాత్రదానం' పోస్టర్ ఆవిష్కరణ

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్ఆర్‌టీసీ సామాజిక బాధ్యతలో భాగంగా వినూత్న సేవా కార్యక్రమం యాత్రదానం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మియాపూర్ డిపో-1 మేనేజర్ వంగల మోహన్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ అశ్వినీదేవితో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తుల పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభదినాలు వంటి ఆనందకర సందర్భాల్లో అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను పుణ్యక్షేత్రాలకు తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. తాము కోరుకునే శుభదినాన టీజీఎస్ఆర్టీసీకి విరాళం అందజేసి ఈ విరాళం ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ బస్సుల ద్వారా విహారయాత్రలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. యాత్రదానం కింద బస్సులను బుక్ చేసుకోవచ్చని, మరింత సమాచారం కోసం 9959226153, 7659029882, 040-69440000 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

ఉపాధ్యాయులకు సన్మానం

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హాజరై ఉపాధ్యాయులను సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అక్షర జ్ఞానాన్ని అందిస్తారని, అజ్ఞానపు చీకట్లను తొలగించి బంగారు భవిష్యత్‌కు బాటలు చూపుతారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహులు, ఉపాధ్యాయులు మధుసూదన్, సాబర్ అలీ, కుమార్, సువర్ణ, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న పల్లపు సురేందర్ తదితరులు

'చిత్తారమ్మ ఆలయ భూమిని ఇస్కాన్ స్వాధీనం చేసుకోవద్దు'

రాయదుర్గం, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి గోపన్‌పల్లి గ్రామంలోని చిత్తారమ్మ దేవాలయం చుట్టూ ఉన్న భూమిని ఇస్కాన్ సంస్థ అధీనంలోకి తీసుకుని చదును చేశారు. దీంతో స్థానికులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిత్తారమ్మ దేవాలయం చుట్టూ ఉన్న భూమిని ఇస్కాన్ స్వాధీనం చేసుకుంటే బోనాల ఉత్సవాలు, జాతర చేసుకునేందుకు స్థలం లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో శ్రీరంగనాథస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్రప్రసాద్ దూబే, ఉపాధ్యక్షుడు నర్సింహ, కార్యదర్శులు అనిల్, జితేందర్, నర్సింగ్‌రావు, సభ్యులు సత్యనారాయణ, శంకరి రాజు, రంగస్వామి పాల్గొన్నారు.

ఎస్కీలో ఘనంగా ఇంజనీర్స్ డే

రాయదుర్గం, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో సోమవారం ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కొలిగొట్ల వెంకట మురళి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ పనుల్లో టెక్నాలజీని ఉపయోగించడం వల్ల మంచి ఫలితం ఉంటుందన్నారు. ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పేద కుటుంబం నుంచి వచ్చారని, ప్రపంచమే ఆశ్చర్యపడే సాగునీటి ప్రాజెక్టులను వందేళ్ల కిందటే ఆయన కట్టి చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్రాజెక్టు ఇంజనీర్ డి.శ్రీధర్‌బాబు, పవర్ అండ్ ఎనర్జీ హెడ్ విద్యాసాగర్, ప్రొఫెసర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న డా. వెంకట మురళి, డా. రామేశ్వరరావు తదితరులు



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న పీజేఆర్‌నగర్ వాసులు

పీజేఆర్ నగర్‌లో సమస్యలు పరిష్కరించండి

హైదర్‌నగర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీ వాసులు సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను కలిసి సమస్యలను వివరించారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు శివరాజ్‌గౌడ్, సీహెచ్ భాస్కర్, అగ్రవాసు, మహేష్, బషీర్, ఖలీమ్, సుధాకర్, వెంకట్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- ఆందోళనకు దిగిన ఏబీవీపీ నాయకులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఏబీవీపీ కన్వీనర్ గోపాల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు బకాయి పెట్టిన రూ.8400కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువుకు దూరం చేస్తుందన్నారు. బకాయిలు విడుదల చేయకుంటే అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. అంతకుముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున విద్యార్థులు జెఎన్‌టీయూ చౌరస్తా వద్ద ధర్నాకు దిగనున్నారనే సమాచారంతో ఆందోళనను కేపీహెచ్‌బీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించిన ఏబీవీపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి

అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు

గచ్చిబౌలి, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, అరికట్టడంలో పట్టణ ప్రణాళిక విభాగం పూర్తిగా విఫలమైందని ఫిర్యాదులు వచ్చాయి. కొండాపూర్ డివిజన్‌లోని రాఘవేంద్రకాలనీ, రాజరాజేశ్వరినగర్, సిద్ధిక్‌నగర్, శ్రీరాంనగర్ బీసీ బ్లాక్స్‌లలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఉపకమిషనర్ ప్రశాంతికి స్థానికులు ఫిర్యాదు చేశారు. తారానగర్, పాపిరెడ్డికాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, గచ్చిబౌలి డివిజన్ కేశవ్‌నగర్, గౌలిదొడ్డి ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలకు ఇంటి నంబర్లు ఇస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా డీసీ ప్రశాంతి మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జడ్సీకి వినతి



జడ్సీకి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవియాదవ్

గచ్చిబౌలి, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు రవియాదవ్ సోమవారం జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేకు వినతిపత్రం అందజేశారు. వారం రోజులుగా డివిజన్‌లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పరిశీలించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆయన నాయకులతో కలిసి జడ్సీకి వినతిపత్రం అందించి సమస్యలు వివరించారు. పాపిరెడ్డికాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని, పాపిరెడ్డికాలనీ హుడాకాలనీ మధ్యలో ఉన్న అండర్ బ్రిడ్జి వద్ద రాకపోకలు సాగడం లేదని, వరద నీరు భారీగా నిలిచిపోయిందని చెప్పారు. అదేవిధంగా గోపినగర్, నెహ్రూనగర్, ఆదర్శ్‌నగర్, మసీదుబండ, గచ్చిబౌలిలో సమస్యలు పరిష్కరించాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మియాపూర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మౌనిక తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన ప్రదీప్‌రావు (34) భార్య శాంతభాయ్, కుమార్తె(8), కుమారుడు(6)లతో కలిసి మియాపూర్‌లోని పీఏనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ప్రదీప్‌రావు పెయింటర్‌గా పనిచేస్తుండగా భార్య శాంతభాయ్ డెంటల్ క్లినిక్‌లో పనిచేస్తుంది. గత రెండు నెలల క్రితం ప్రదీప్‌రావు పెయింటింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలికి గాయమై నడవలేని స్థితిలో ఇంటి వద్దే ఉంటున్నాడు. సోమవారం రోజు మాదిరిగానే శాంతభాయ్ డ్యూటీకి వెళ్లగా, పిల్లలు స్కూల్‌కు వెళ్లారు. మధ్యాహ్నం డ్యూటీ ముగించుకుని స్కూల్ నుంచి పిల్లలను తీసుకొని ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో భర్త ప్రదీప్‌రావు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సహాయంతో కిందకు దింపి చూడగా అప్పటికే మృతిచెందాడు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య శాంతభాయ్ ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డీసీ చాంబర్‌లో నిరసన

సమస్యలను పరిష్కరించాలని ఎస్‌ఆర్‌నాయక్‌నగర్ వాసుల నిలదీత

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : సమస్యలను పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ ఎస్‌ఆర్‌నాయక్ నగర్ కాలనీ వాసులు సోమవారం ఉప కమిషనర్ నర్సింహ చాంబర్‌లో నేల మీద కూర్చొని నిరసన తెలిపారు. ప్రధానంగా పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని తెలిపినా పట్టించుకోకపోవడం ఏమిటని నిలదీశారు. ఎంతో మంది అనారోగ్యాలకు గురవుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలను పరిష్కరిస్తామని డీసీ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. వీరికి మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్, కిషోర్, సదానందచారి, సింహాచలం, కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

31 అర్జీల స్వీకరణ

కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం జరిగిన ప్రజావాణికి స్పందన లభించింది. రెండు సర్కిళ్లలో మొత్తం 31 మంది అర్జీలను సమర్పించారు. గాజులరామారం సర్కిల్‌లో ఇంజినీరింగ్ విభాగానికి 8, విద్యుత్ విభాగానికి 2, టౌన్ ప్లానింగ్ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ మల్లారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో ఇంజినీరింగ్ విభాగానికి 12, పారిశుధ్య విభాగానికి 3, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగాలకు 2, విద్యుత్ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. సాధ్యమైనంత త్వరలోనే అర్జీలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



డీసీ చాంబర్‌లో కింద కూర్చొని నిరసన తెలుపుతున్న ఎస్‌ఆర్‌నాయక్‌నగర్‌వాసులు


పచ్చని చెట్ల మధ్యలో కేబుళ్లను కాల్చుతున్న గుర్తు తెలియని వ్యక్తులు

హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతంలో వ్యర్థాలకు నిప్పు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలో విస్తరించి ఉన్న హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతంలో భారీ వృక్షాలతో కూడిన స్వచ్ఛ వాతావరణం ఆహ్లాదాన్ని పంచుతున్నది. పచ్చని చెట్లు ఒక వైపు .. మరోవైపు కురుస్తున్న వర్షాలకు పిల్ల కాలువల ప్రవాహం ప్రజలను, ప్రకృతి ప్రియులను ఆకర్షిస్తున్నది. కాని ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తుల చేష్టలు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. ఈ ప్రాంతంలో వ్యర్థాలను నిప్పు పెడుతూ ఆహ్లాద వాతావరణాన్ని ఆగమాగం చేస్తున్నారు. సోమవారం కూడా కొందరు కేబుళ్లు, ఫ్రిడ్జ్‌లకు సంబంధించిన ఇనుప యంత్రాలపై ఉన్న ప్లాస్టిక్‌ను తొలగించేందుకు మంట పెట్టారు. పలువురు ప్రకృతి ప్రేమికులు ఈ విషయమై వారితో వాగ్వాదానికి దిగారు. ఇలాంటివి మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

● ప్రజావాణిలో 11 ఫిర్యాదులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ కేపీహెచ్‌బీ కాలనీలో ఉన్న జలమండలి కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో 11 ఫిర్యాదులు వచ్చాయని జీఎం మాధవి తెలిపారు. కాలనీల్లో లోప్రెషర్ వస్తుందని 3, మురుగు పొంగుతుందని 5, కొత్త పైప్‌లైన్ వేయాలని 2, నీటిలో కలుషిత జలాలు కలుస్తున్నాయని ఒక అర్జీ వచ్చిందని పేర్కొన్నారు. త్వరలోనే సమస్యలను తలెత్తకుండా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. పలు కాలనీల ప్రజలు, డీజీఎంలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

గచ్చిబౌలి, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకుడు రవియాదవ్ సోమవారం జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల రవియాదవ్.. డివిజన్‌లో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.


వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆటకట్టు

● సీసీ కెమెరాల ఆధారంగా కేసు ఛేదన

● నిందితుల నుంచి సొత్తు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): చైన్‌స్నాచింగ్, దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా కటకటాల పాలైంది. వారిని చాకచక్యంగా పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 4 తులాల పుస్తెలతాడు, 2 ద్విచక్ర వాహనాలు, 4 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం పేట్‌బషీరాబాద్ స్టేషన్ సమావేశ మందిరంలో పేట్‌బషీరాబాద్ ఏసీపీ గంగిరెడ్డి, సీసీఎస్ ఏసీపీ నాగేశ్వరరావులతో కలిసి మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఢిల్లీకి చెందిన అజయ్ శక్కర్వాల్ (25) రాహుల్ సక్సేనా (23) రాజేష్‌కుమార్ (38) సాగర్‌రామ్‌పాల్(25) అంతా కలిసి ఈ నెల 10న ఢిల్లీ నుంచి సికింద్రాబాద్‌కు రైలులో వచ్చారు. ఆ తర్వాత బోయినపల్లికి వచ్చి రాత్రి ఈ ప్రాంతంలో రెండు బైక్‌లను దొంగిలించారు. మరుసటి రోజు ఉదయం కొంపల్లిలోని ఎన్‌సీఎల్ బస్టాప్‌లో నిలబడిన ఓ యువతి మెడలో నుంచి గొలుసును లాగేందుకు విఫలయత్నం చేశారు. గుండ్లపోచంపల్లిలోని కేవీఎన్ రెడ్డి నగర్ శ్రీమేరి ఆస్పత్రి సమీపంలోని సర్వీస్ రోడ్డులో బాలామణి అనే వృద్ధురాలు వాకింగ్ చేస్తుండగా పుస్తెల తాడు తెంపేందుకు యత్నించగా ప్రతిఘటించడంతో కొంత ఆమె చేతిలో ఉండగా, మిగతా నాలుగు తులాల పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు. ఆయా చోట్ల బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు.. కేసు నమోదు చేసుకున్నారు. నిందితుల కోసం రంగంలోకి నాలుగు బృందాలు దిగాయి. సీసీ కెమెరాల ఆధారంగా కండ్లకొయ్యలో ఉన్న నలుగురిని అరెస్టు చేశాయి. నిందితులపై ఢిల్లీలో చైన్‌స్నాచింగ్, దొంగతనం కేసులున్నాయని డీసీపీ కోటిరెడ్డి తెలిపారు.

● ఆకృతి కన్‌స్ట్రక్షన్స్‌పై చర్యలు తీసుకోండి


ఆకృతి కన్‌స్ట్రక్షన్ వారు ప్రభుత్వ భూమిలో వేసిన సీసీ రోడ్డు

నిజాంపేట, సెప్టెంబర్ 15 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి ఆకృతి కన్‌స్ట్రక్షన్స్‌పై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి ఆయన వినతి అందజేశారు. ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 454లో గల 400 గజాలను ఆక్రమించుకుని అప్రోచ్ రోడ్డుగా చూపుతూ సిమెంట్ రోడ్డు వేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆమేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బోర్డును తీసివేసి రోడ్డు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసినా దానిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఆయన వెంట ఈశ్వర్‌రెడ్డి, అరుణ్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్


అధికారికి వినతి పత్రం అందజేస్తున్న శివపురి కాలనీ వాసులు

● సీసీ రోడ్లు నిర్మించరూ...

గాజులరామారం, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ శివపురి కాలనీలో రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని మల్లన్న రామ్ అసోసియేషన్ సీఈఓ బూర్ల ముఖేష్, తెలంగాణ ఉద్యమ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్ కార్యాలయం అధికారిని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఏళ్లుగా సీసీ రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, వర్షం వస్తే నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ సాయి, కస్తూరి బాలరాజు, సయ్యద్ రంజాన్ పాల్గొన్నారు.


● కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉపకమిషనర్ నర్సింహకు ప్రజావాణిలో వినతి పత్రం అందిస్తున్న మాజీ కౌన్సిలర్ రంగారావు తదితరులు. జీడిమెట్ల(ఆంధ్రజ్యోతి):

● అంబేడ్కర్ భవన్‌ను నిర్మించాలి

నిజాంపేట్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న దళితులకు, పేద, మధ్య తరగతి ప్రజల అవసరాల నిమిత్తం అంబేడ్కర్ భవన్ నిర్మించాలని దళిత హక్కుల సమితి కోరింది. మేడ్చల్ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల సమితి అధ్యక్షుడు కె. ఏసు రత్నం మాట్లాడారు. కార్పొరేషన్ పరిధిలో లక్షా 50 వేల మంది ఎస్సీ ఉపకులాల ప్రజలు నివసిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ కులాల వారికి 1975లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రభుత్వ భూములకు భూ భారతి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సామాజిక వర్గ,పేద, మధ్య తరగతి ప్రజల కోసం అంబేడ్కర్ భవన్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించి భవనం నిర్మించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దళిత నాయకులు బక్క మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్, ఆశి యాదయ్య, దస్తగిరి ఉన్నారు.


అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న దళిత హక్కుల సమితి నాయకులు


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తదితరులు

140 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలకు చెందిన 140 మందికి రూ. 49,34,500ల చెక్కులను అందజేశారు. సోమవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, సురేష్‌రెడ్డి, నిజాంపేట మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌లు లబ్ధిదారులకు వాటిని పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను మంజూరు చేయించారు. కార్యక్రమంలో డివిజన్‌ల అధ్యక్షులు, బీఆర్‌ఎస్ శ్రేణులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


ఉమామహేశ్వరకాలనీలో మోకాళ్లోతు వరకు నిలిచిన నీరు


జయభేరి పార్కు... రహదారిపై నిలిచిన నీరు

వాననీటితో జనజీవనం అస్తవ్యస్తం

● ఇళ్లల్లోకి వర్షపు నీరు .. పలు కాలనీల్లో మోకాల్లోతు వరకు.. ● పలు ప్రాంతాల వాసులకు తప్పని తిప్పలు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లోని ఇళ్లు, ప్రైవేట్ పాఠశాల ఆవరణ, రహదారులపై నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జయభేరి పార్కు, ఉమా మహేశ్వరకాలనీ, న్యూవీడు, అపర్ణపామ్‌గ్రో, దేవేందర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఉమామహేశ్వరకాలనీలో ఉన్న మూడు వీధుల్లోనూ మురుగు, వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరింది. వర్షాధారపు నాలాలు, వరద కాలువలు కబ్జాకు గురి కావడమే కారణమని తెలుస్తోంది. ఈ ప్రాంతాల్లో కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి, డీఈ తిరుపతి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పర్యటించారు. ఫాక్స్ సాగర్‌లోకి నీరు వెళ్లే వరద కాలువలు ఎక్కడెక్కడ కబ్జాకు గురైన వివరాలను తెలుసుకున్నారు. ఆ మేరకు ఆయా ప్రాంతాల్లో నీరు తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవించారు.


ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి, నాయకులు

వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాధాకృష్ణారెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం .. చింతల్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం జరిగాయి. అధ్యక్షుడి బరిలో రాధాకృష్ణారెడ్డి, లక్ష్మణ్‌యాదవ్ నిలిచారు. 309 మంది ఓటర్‌లు ఉండగా రాధాకృష్ణకు 289 ఓట్లు వచ్చాయి. లక్ష్మీనారాయణపై ఆయన 42 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ ముదిరాజ్, కోశాధికారిగా సత్తయ్యగౌడ్‌లు గెలుపొందినట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. విజేతలను చింతల్ వాసులు సన్మానించి అభినందించారు. త్వరలోనే మిగతా కార్యవర్గాన్ని ఎంపిక చేయనున్నట్లు విజేతలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం సంతోషదాయకం : బీజేపీ నాయకులు

దుండిగల్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం సంతోషదాయకమని బీజేపీ నాయకులు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లను సోమవారం వారు సత్కరించారు. ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న పద్మ ప్రియ, లక్ష్మీ నర్సమ్మలతో పాటు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా మల్లేషప్ప, ప్రధానోపాధ్యాయులు రామ్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులను మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు వీసరి కృష్ణారెడ్డి వారిని సత్కరించారు. బౌరంపేట పాఠశాల ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందడం ఊరికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సీతారామ్‌రెడ్డి, ప్రశాంత్, ఉపాధ్యా యులు, ఉపాధ్యాయురాళ్లు ఉన్నారు.

ఆర్‌జీకే ఎన్నికల్లో అంజయ్య ప్యానల్ గెలుపు

జీడిమెట్ల, సెప్టెంబరు15(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్(ఆర్‌జీకే) ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ధర్మారపు అంజయ్య ప్యానల్ ఘన విజయం సాధించింది. మొత్తం ఓట్లు 1,295 ఉన్నాయి. వీటిలో 1070ఓట్లు పోల్ అయ్యాయి. 71 ఓట్లు చెల్లలేదు. అధ్యక్ష బరిలో ధర్మారపు అంజయ్య, గార్లపాటి ప్రభాకర్, తల్లోజు శ్రీనివాసచారి, రండివే యువరాజ్ ప్రకాష్‌లు నిలబడ్డారు. ధర్మారపు అంజయ్యకు 373, గార్లపాటి ప్రభాకర్‌కు 300, శ్రీనివాసచారికి 196, యువరాజ్ ప్రకాష్‌కు 130 ఓట్లు పోల్ అయ్యాయి. జనరల్ సెక్రటరీ అభ్యర్థులు ముచింతల భూపతిరెడ్డికి 385, గూడవెంటటేశ్‌కు 190, పారిశెర్ల లక్ష్మణరావుకు 349, మోత్కూరి అరుణ్‌కుమార్‌కు 76ఓట్లు పోల్ అయ్యాయి. అత్యధిక మెజార్టీతో భూపతిరెడ్డి విజయం సాధించాడు. తమ ప్యానల్ విజయం సాధించడంతో అంజయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు పోలీస్ పహారాలో నిర్వహించారు.

'ప్రాజెక్టుల ప్రతిపాదన మూల్యాంకనాన్ని రూపొందించాం'

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్లాన్ ఫండ్ నుంచి సాధ్యమయ్యే నిధుల కోసం రెండు థ్రస్ట్ ఏరియాల కింద మూడు కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలు మూల్యాంకనం చేశామని వక్తలు తెలిపారు. ఐసీఎఫ్‌ఆర్‌ఈ-ఐఎఫ్‌బీ హైదరాబాద్ కొత్తగా ప్రతిపాదించిన అటవీ పరిశోధన ప్రాజెక్టులను పరిశీలించానికి, కొనసాగుతున్న ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించిందేకు గాను దూలపల్లిలోని అటవీ జీవవైవిధ్య సంస్థ కార్యాలయంలో హైబ్రిడ్ మోడ్‌లో రీసెర్చ్ అడ్వైజరీ గ్రూప్ సమావేశం సోమవారం జరిగింది. ఐసీఎఫ్‌ఆర్‌ఈ-ఐఎఫ్‌బీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ, ఒడిశా, రాష్ట్ర అటవీ విభాగాలు, అటవీ అభివృద్ధి సంస్థ, ఎఫ్‌సీఆర్‌ఐ, కాగిత పరిశ్రమల ప్రతినిధులు, ప్రముఖ అటవీ నిపుణులు, ఐసీఏఆర్, సీఎస్‌ఐఆర్, ఎన్‌జీఓల నుంచి శాస్త్ర వేత్త ప్రతి నిధులు హాజరయ్యారు.


పూర్వ విద్యార్థులతో నాటి ఉపాధ్యాయులు

అ'పూర్వ' ఆత్మీయ సమ్మేళనం

దుండిగల్ సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2000 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, తెలుగు పండిట్ సత్యనారాయణ వర్మ, గణిత శాస్త్రం ఉపాధ్యాయులు మురళీమోహన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారిని వీరు సన్మానించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి ఒకచోటుకు చేరుకొని వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మరో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, లక్ష్మి, పరిమళ, భారతలక్ష్మిలు అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శంకర్ నాయక్, నాగరాజు, గణేష్, వేణు, రాములు, వెంకట్, యాదగిరి, వినయ్ తదితరులు పాలొన్నారు.

బతుకమ్మ పండగ చీరల పంపిణీకి గుర్తింపు కార్డులు

నిజాంపేట, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మ పండగ వేడుకల్లో పాల్గొనే వెయ్యి మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తుండగా.. సోమవారం వారికి గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. బాచుపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి తన చేతులమీదుగా వాటిని అందజేశారు. ఈనెల 19న నిజాంపేట రాజీవ్ గృహకల్ప నల్లమల్లేష్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వైస్ చైర్మన్ నల్లమల సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు.

కేసు లేకుండా చేస్తానంటూ టోకరా

● వ్యక్తి అరెస్టు.. పరారీలో మరొకరు


నిందితుడు చంద్రశేఖర్

దుండిగల్, సెప్టెంబరు 15(ఆంధ్రజ్యోతి): కేసు నుంచి బయట పడేస్తానని 6.50 లక్షల రూపాయలకు టోకరా వేసిన ప్రబుద్ధుల్లో ఒకరిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. మరొకడు పరారీలో ఉన్నాడు. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... వనస్థలిపురం రాజప్ప కాలనీకి చెందిన ఎన్.శ్రావణ్‌కుమార్ బావమరిది జయవంత్ నెల్లూరు నుంచి సూర్యాపేట్ వరకు బయోడీజిల్ ట్యాంకర్ల ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్ చేస్తాడు. ఈనెల 11న అతడి ఐదు ట్యాంకర్లపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకొని మధు, చంద్రశేఖర్ అలియాస్ వాసు అనే ఇద్దరు.. జయవంత్ వద్దకు వచ్చి ఈ పోలీస్‌స్టేషన్‌లో అందరూ తమకు తెలుసని కేసు లేకుండా చేస్తామని నమ్మించారు. అందుకు రూ. 12 లక్షలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జయవంత్ .. రూ. 6.50 లక్షలిచ్చాడు. తర్వాత తనను మోసం చేస్తున్నారని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించాడు. వారు వలపన్ని వాసును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ధర్నా

గాజులరామారం, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారులు సోమవారం కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు సునీల్‌బాబు, వెంకటస్వామి మాట్లాడుతూ దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్, చేయూత పింఛన్ రూ. 4 వేలు ఇస్తామని, ఎన్నికల ముందు కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టిందని, ఇప్పటి వరకు కూడా అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా పాత పింఛన్ పెంచలేదన్నారు. అసలు కొత్త పింఛన్ మంజూరు ఊసే ఎత్తడం లేదన్నారు. ముందుగా తహసీల్దార్ సుజాతకు వారు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సిలువేరు శ్రీనివాస్, రాసమల్ల యాదగిరి, డప్పు రామస్వామి, సలోమి, స్వరూప, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

● సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

జీడిమెట్ల, సెప్టెంబరు15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఆరోపించారు. గతనెల రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే ఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా కనీసం గుంతలను పూడ్చటంలో కూడా జంట సర్కిళ్ల అధికారులు పూర్తిగా నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా డిప్యూటీ కమిషనర్‌లు పట్టించుకోవడం లేదని, ప్రజావాణిలో ఇస్తున్న దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్నారని ఆరోపించారు.